
# తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్



దుండిగల్ : కేసీఆర్ జన్మదినం సందర్భంగా దుండిగల్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో గృహప్రవేశం చేస్తున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే వివేకానంద్



మియాపూర్ : ఆల్విన్ కాలనీలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, ఎర్రబెల్లి సతీశ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు



దుండిగల్‌లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కేసీఆర్ చిత్రపటానికి లబ్ధిదారులతో కలిసి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, తదితరులు



కుత్బుల్లాపూర్ :బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలోని శంభీపూర్ విలేజ్‌లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్ రెడ్డి పాల్గొన్నారు.



శంభీపూర్‌లోని పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు



దూలపల్లిలో మొక్కలు నాటుతున్న కొంపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రత్లావత్ గంగయ్యనాయక్, మాజీ కౌన్సిలర్లు డప్పు కిరణ్‌కుమార్,చింతల రవీందర్, పార్టీ సీనియర్ నాయకుడు చింతల దేవేందర్‌యాదవ్



నిజాంపేట్‌లో జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు




టీఎస్ఐసీ కాలనీ సీనియర్ సిటిజన్స్ భవనంలో జరిగిన కేసీఆర్ బర్త్ డే వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు




మాదాపూర్ : కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిక్షపతి ముదిరాజ్, నారాయణరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వసంత్, నవీన్, సయ్యద్ బాబుమియా, రమేశ్ రెడ్డి, నరసింగ రావు, గౌస్, ఇమ్రాన్, ఆర్విన్, బాలరాజ్ పాల్గొన్నారు.



మియాపూర్ : బాలాజీ నగర్ డివిజన్‌లో పార్టీ శ్రేణులతో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు



బాలానగర్ : ఫతేనగర్‌లో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం



బాలానగర్‌లో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, చిత్రంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



జగద్గిరిగుట్ట : రంగారెడ్డి నగర్ డివిజన్ హెచ్ఎంటీ నిర్మాణ ఆశ్రమంలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా అనాథలకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ విజయశేఖర్ గౌడ్

## బౌరంపేట మల్లన్న జాతరలో పూజలు



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్‌ను సన్మానిస్తున్న బౌరంపేట పుర ప్రముఖులు


దుండిగల్ : బౌరంపేటలోని శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కల్యాణం జరిగింది. వేడుకలకు బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజలు చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, బౌరంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, దర్శన్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె శేఖర్, చింత మల్లేశ్, వీరేశం గౌడ్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.



దుండిగల్ : దుండిగల్ డబుల్ బెడ్ రూం గృహ సముదాయం నుంచి సికింద్రాబాద్ స్టేషన్‌కు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు (230 డీ )ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ ప్రారంభించారు. కార్యక్రమంలో బౌరంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, ఇండ్ల నివాసులు పాల్గొన్నారు.



కొండాపూర్ : మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఖాజాగూడలోని స్పర్శ హాస్పిస్ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



అల్లాపూర్ : కేసీఆర్ జన్మదినం సందర్భంగా పర్వత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ సబిహాబేగం కేక్ కశారు. బీఆర్ఎస్ నాయకులు ఎల్.ఐలయ్య, వీరారెడ్డి, ఎన్. సత్యం, జాహెద్ షరీఫ్,బాబా, జ్ఞానేశ్వర్, బ్రహ్మ, విష్ణు, సంజీవరెడ్డి, కమల్, అబ్దుల్ హమీద్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్, రామ్ రెడ్డి, మదవచారి, లింగం, అస్లాం, కొండయ్య, మల్లేశ్ , యోగి రాజ్, మహేందర్ రెడ్డి, రామారావు, రాజు, రేవతి, మణెమ్మ, రుక్మిణి పాల్గొన్నారు.

## విజేతలను ప్రకటించిన ఆర్వీ ట్రావెల్స్



అల్లాపూర్ : ఆర్వీ టూర్స్ అండ్ ట్రావెల్స్ యాజమాన్యం కూకట్‌పల్లి ప్రధాన కార్యాలయంలో లక్కీ డ్రాలో 10 మంది విజేతలను ప్రకటించారు. వారిని యూరోప్, దుబాయ్, బ్యాంకాక్ టూర్లకు ఉచితంగా తీసుకెళ్తామని ట్రావెల్స్ చైర్మన్ ఆర్వీ రమణ తెలిపారు.

## అపార్ట్‌మెంట్లో అగ్నిప్రమాదం

దుండిగల్, ఫిబ్రవరి 17: అపార్ట్‌మెంట్లోని ఓ ఫ్లాట్లో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతి నగర్, ఏనుగుల బొమ్మల చౌరస్తా సమీపం, బచ్పన్ స్కూల్ వెనకాల ఉన్న శ్రీ సాయి కృష్ణ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ లోని, ఫ్లాట్ నం. 202 నుంచి మంటలు రావడం గమనించిన వాచ్‌మెన్ 100కు డయల్ చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. స్వల్ప ప్రమాదం చోటు చేసుకోవడంతో ఆస్తి నష్టం ఎంతవరకు జరిగిందనేది తెలియ రాలేదు. సదరు ఫ్లాట్లో సురేశ్ ఒక్కరే నివాసం ఉంటున్నట్లు తెలుస్తున్నది. అతను కూడా మతిస్థిమితం సరిగా లేక సమస్యతో బాధపడుతున్నట్లు సమాచారం. ప్రమాదం ఎలా జరిగిందనేది అంతు చిక్కడం లేదు. పోలీసులకు సైతం ఎటువంటి ఫిర్యాదు అందరం లేదని పేర్కొంటున్నారు.

## అనుమానాస్పద స్థితిలో బాలుడి మృతి

దుండిగల్ : అనుమానాస్పద స్థితిలో ఓ బాలుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన సూరారం పీఎస్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం డివిజన్, కైసర్‌నగర్‌లోని డబల్ బెడ్ రూం ఇండ్ల సమీపంలో షహనాజ్, ఆలీమ్ ఖాన్ దంపతులు నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు ఎజాజ్ (13) అరబీ పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం తన ఇంటి పక్కన నూతనంగా నిర్మిస్తున్న భవనం షట్టర్ల వద్దకు వెళ్లి విద్యుత్ వైర్లను కటింగ్ ప్లేయర్‌తో కత్తిరిస్తుండగా షాక్ తగిలి కుప్పకూలిపోయాడు. స్థానికులు 108కు ఫోన్ చేయగా సిబ్బంది పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి తండ్రి ఆలిమ్‌ఖాన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ వైద్యశాల తరలించారు. బాలుడు నిర్మాణంలో ఉన్న భవనంలో ఫాల్ సీలింగ్ పనులకు వెళ్లగా షాక్ తగిలి మృతి చెందినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మాత్రం అక్కడ ఆడుకుంటూ విద్యుత్ వైర్ కట్ చేయడంతోనే షాక్ తగిలి మరణించినట్లు పేర్కొంటున్నారు.




మూసాపేట : కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని మోతీనగర్‌లో అన్నదానం చేశారు. మూసాపేట మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్, అల్లాపూర్ కార్పొరేటర్ సబిహాబేగం, అంబటి శ్రీనివాస్, తిరుపతి, నాగుల సత్యం, సీహెచ్ సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, బోడ శ్రీనివాస్, ఉదయ్, ఆవుల సంజీవ్ పాల్గొన్నారు.



జగద్గిరిగుట్టలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం లాస్ట్ బస్‌స్టాప్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్ కేక్ కక్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు, పార్టీ శ్రేణులు



తన నివాసంలో పార్టీ శ్రేణులతో కలిసి వేడుకల్లో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు



కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కార్యాలయంలో వేడుకలలో పార్టీ శ్రేణులతో కార్పొరేటర్ జూపల్లి

## బాచుపల్లిలో జిల్లా వైద్యాధికారుల తనిఖీలు

దుండిగల్, ఫిబ్రవరి 17 : మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ (డిఎం అండ్ హెచ్‌వో)అధికారులు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో పర్యటించారు. ఈ నెల 13వ తేదీన నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో డా.ఇమ్రాన్, డా. విష్ణు ప్రతినిధుల బృందం బాచుపల్లి లోని బుచ్చిబాబు క్లినిక్ తో పాటు మల్లంపేటలోని పలు క్లినిక్‌లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఎలాంటి అర్హతలు లేకుండా అల్లోపతి వైద్యం నిర్వహిస్తూ రోగులకు యాంటీబయాటిక్ , స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్లు సిఫారసు చేస్తున్నట్లు గుర్తించారు. వీటిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

అయితే బాచుపల్లిలోని బుచ్చిబాబు క్లినిక్ లో నిబంధనలకు విరుద్ధంగా ఓ మహిళ ఎటువంటి అర్హతలు లేకుండానే డాక్టర్‌గా చలామణి అవుతూ వైద్యం చేస్తున్నట్లు గుర్తించారు. అదే సమయంలో లెటర్ ప్యాడ్ లోను డాక్టర్ అని రాసుకోవడాన్ని ఎన్ఎంసీ అధికారులు సీరియస్‌గా పరిగణించారు. ఈ క్రమంలో సోమవారం మేడ్చల్ జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ, మల్కాజ్గిరి డివిజన్ ఇన్‌చార్జ్ డా. శోభారాజ్‌నేతృత్వంలో బుచ్చిబాబు క్లినిక్ లో మరోసారి తనిఖీలు చేపట్టారు. క్లినిక్‌ను నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నట్లు గుర్తించడంతోపాటు ఎటువంటి అర్హతలు లేకుండానే అరుణకుమారి రోగులకు వైద్యం అందిస్తున్నట్లు తేల్చి షోకాజ్ నోటీసులు అందజేశారు. దానితో పాటు మల్లంపేటలోని మరో వైద్యశాల నిర్వాహకులకు సైతం షోకాజ్ నోటీస్ అందజేశారు. పూర్తి నివేదికను డీఎం అండ్ హెచ్ ఓ కి అందజేసి వారి నిర్ణయం ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.



బుచ్చిబాబు క్లినిక్ నిర్వాహకురాలు అరుణకుమారికి షోకాజ్ నోటీసులు అందజేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

### మల్లంపేటలో మూతపడిన క్లినిక్‌లు

మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బాచుపల్లి లో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న క్లినిక్‌లో తనిఖీలు చేపట్టి షోకాజ్ నోటీసులు అందజేస్తున్నట్లు సమాచారం అందుకున్న పలువురు ప్రైవేట్ క్లినికల్ నిర్వాహకులు, మెడికల్ షాప్ యజమానులు సోమవారం తమ దుకాణాలను మూసుకున్నారు. ప్రధానంగా మల్లంపేటలోని పలు క్లినికల్ నిర్వాహకులు తమ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లకు తాళాలు వేసుకోవడం కనిపించింది. ఇదే విషయాన్ని మండల వైద్యాధికారి డా. స్వర్ణలత సైతం స్పష్టం చేయడం గమనార్హం. కార్యక్రమంలో దుండిగల్ పిహెచ్‌సీ వైద్య అధికారి డా. స్వర్ణలత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిరాజ్, హెల్త్ ఎడ్యుకేటర్ వేణు, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జోసెఫ్, సూపర్‌వైజర్ చంద్రకళ, ఏఎన్ఎం అమృత పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF III ADDL. JUNIOR CIVIL JUDGE : MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MEDCHAL**
**O.S.No. 910 of 2024**

**Between:**
Smt. Reddyammagaru Padmavathi & another ...Plaintiffs
**AND**
All Concerned and another ...Defendants
To
All Concerned

Take notice that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of the deceased Late Reddyammagaru Sesha Reddy, S/o. R. Ayyappa Reddy, who died on 18-08-2024, in respect of the suit schedule A & B Properties and the suit is stands posted on 24-02-2025. If any person or persons having any objections or claims they may appear before the above Court on 24-02-2025 at 10.30 a.m. either in person or through an advocate, failing which the matter will be decided basing on the documents available on record.

**SCHEDULE A PROPERTY**
All that house premises bearing H.No. 4-83/320, (PTIN No. 1150404700) on Plot No. 320, on a land admeasuring 120.0 Sq. yards or 100.32 Sq. Mtrs. in Sy.Nos. 200 and 201, situated at Adharsh Nagar, Gajularamaram Village and Municipal Circle, Quthubullapur Mandal, the then Ranga Reddy District, presently under Medchal-Malkajgiri District, Telangana and bounded by: North: 60' wide Road, South: Neighbours land, East: Plot No. 321, West: Plot No. 319.

**SCHEDULE B PROPERTY**
All that the open Plot bearing No. 24, in Sy.Nos. 329/A, on a land admeasuring 86.0 Sq. yards or 71.89 Sq. Mtrs., situated at Dharani Enclave, Nandigama Village, Patancheru Mandal, Sanga Reddy District, Telangana and bounded by: North: Open Place, South: 25' wide Road, East: Neighbours Plot, West: Ext. Road.

(By order of the Court)
**M/s. ANIL KUMAR UPPALAA, M.A (Journalism), LL.M**
**K. Aruna Kumari, Advocates**
O/o. H.No. 32-566, HAL Colony, Opp: UMCC Hospital, G.R. Road, Shapurnagar, Hyderabad-500 055,
**Cell: 8801762300.**
(Counsel for the Plaintiffs)